ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 27, మే 2026 www.prajajyothinews.com పేజీలు :10

# హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయాలి

- త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తయ్యేలా చూడాలి
- వాహనాలు పెంచాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోళ్ళపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



వివరాలు 2లో..



## సభ్యత్వ నమోదులో కరీంనగర్ ను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలి:

### – గంగుల, జీవన్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో,మే 26 (ప్రజాజ్యోతి ) బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలపాలని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. గులాబీ బాస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు .కరీం నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ



# కార్పొరేటర్లూ... అవినీతికి పాల్పడొద్దు

- పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నా
- అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవ చేయండి
- అవినీతికి పాల్పడే అధికారులపైనా చర్యలకు వెనుకాడబోం
- బీజేపీకి మంచి పేరు తెచ్చేలా పనులు చేయండి
- బీజేపీ కార్పొరేటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హితవు

కరీంనగర్ కార్పొరేషన్, మే 26 ప్రజాజ్యోతి :– కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ కార్పొరేటర్లు అవినీతికి పాల్పడొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అవినీతికి తావులేకుండా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం... కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని, ఆయా నిధులు సక్రమంగా వినియోగిస్తూ కరీంనగర్ ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అనంతరం కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు బీజేపీ కార్పొరేటర్లతో అరగంటపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ “కరీంనగర్ ప్రజలు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత పాలనకు భిన్నంగా అవినీతికి తావులేకుండా పనులు చేయాల్సిన వివరాలు8లో..



# హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయాలి

త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తయ్యేలా చూడాలి
వాహనాలు పెంచాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు
స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి మే-26 (ప్రజాజ్యోతి) హమాలీల సంఖ్యను పెంచి, ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సరిపడా సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, సేకరించిన ధాన్యం మిల్లులు, గోదాంలకు తరలించి అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లుల్లో అన్ లోడింగ్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా ఎంతవరకు ధాన్యం అన్ లోడింగ్ చేశారో వివరాలు అడిగి, హమాలీల సంఖ్య పెంచుకునేలా యజమానులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లక్ష్యానికి మేరకు రోజు వారీగా కొనుగోళ్ళ శాతం క్రమంగా పెరిగేలా చూడాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుండి హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టిసారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. రోజు వారీగా కొనుగోళ్ళ శాతం పెంచి, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు.

# సింగరేణి సమ్మర్ క్యాంపులో అక్రమాలు బహిర్గతం?

- క్రీడాకారులకు రావలసిన సదుపాయాల్లో
భారీ అవకతవకల ఆరోపణలు
- మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొల్మూరి
శ్రీనివాస్

రామగిరి, మే 26 (ప్రజాజ్యోతి): సెంటినరీ కాలనీలో సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో తీవ్ర అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆరోపించారు. క్రీడాకారుల శిక్షణ, పోషకాహారం కోసం సింగరేణి సంస్థ రూ. 15 లక్షలు కేటాయించినప్పటికీ ఆ నిధులు పూర్తిస్థాయిలో పిల్లల కోసం వినియోగించడం లేదని విమర్శించారు. ప్రతి క్రీడాకారుడికి రోజూ అందించాల్సిన డ్రెస్సులు, గుడ్లు, అరటిపండ్లు పూర్తిగా పంపిణీ చేయకుండా మధ్యలోనే మాయమవుతున్నాయని, పిల్లలకు నాసిరకం ఆహారం అందిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అందరికీ సమానంగా ఇవ్వాల్సిన టీ-షర్టులను కొందరికే పరిమితం చేసి పిల్లల మధ్య వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అధికారుల కనుసన్నల్లోనే ఈ దోపిడీ జరుగుతోందని, క్రీడాకారుల పేరుతో వచ్చే నిధులను కొందరు స్వాహా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. పిల్లల ఆరోగ్యంతో ఆటలాడుతున్న బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై సింగరేణి యాజమాన్యం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్ ఎంతో కీలకం...

- గుండెపోటు, స్ట్రోక్, హీట్ స్ట్రోక్ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు
- మెడికవర్ ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ



కరీంనగర్ టౌన్, మే 26 (ప్రజాజ్యోతి) గుండెపోటు, స్ట్రోక్, ప్రమాదాలు, హీట్ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో మొదటి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో అందించే వైద్యం రోగి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని మెడికవర్ ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ ఎమర్జెన్సీ డే ను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో సమయానికి చికిత్స అందకపోతే పరిస్థితి విషమించే ప్రమాదం ఉందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత లేదా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం ద్వారా రోగి ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మాట తడబడటం, అకస్మాత్తుగా శరీరం ఒకవైపు పనిచేయకపోవడం, అపస్మారక స్థితి, తీవ్రమైన తలనొప్పి, అధిక రక్తస్రావం వంటి లక్షణాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. చాలామంది ఈ లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించి ఇంటి చిట్కాలు లేదా స్వయంగా మందులు వాడటం వల్ల ఆసుపత్రికి చేరుకునే సమయం ఆలస్యమై ప్రాణాపాయం కూడా పెరిగే అవకాశముందని హెచ్చరించారు. ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ కేసులు పెరుగు తున్నాయని తెలిపారు. హీట్ స్ట్రోక్ లక్షణాలైన అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, మూర్ఛ, బలహీనత, తల తిరగడం, వాంతులు, అధిక అలసట, అయోమయం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవడం, లక్షణాలను ముందుగానే గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా ఆసుపత్రిని సంప్రదించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ పునరుద్ఘాటించారు. ప్రపంచ ఎమర్జెన్సీ డే సందర్భంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలకు అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం వేయాలి

- రైతు సంఘం నేత చెల్పూరి రాము డిమాండ్



ఇల్లందకుంట, మే 26(ప్రజాజ్యోతి): రైతాంగాన్ని నష్టాలకు గురిచేస్తున్న నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టి, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సాగు సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయాలని అన్నారు. ప్రతి ఏడాది నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని సూచించారు. రైతులు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో వివోఏలు నిరసన మద్దతు తెలిపిన నాయకులు...



. ఎల్లారెడ్డిపేట మే 26( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు వివోఏలు వేతనాలు పెంచాలని పనిభారం తగ్గించాలని నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు వారికి సంఘీభావం తెలిపి లస్సి ప్యాకెట్లను అందజేసి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ప్రభుత్వం వీరికి వేతనాల్లో పెంచాలని డిమాండ్ చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో డ్రగ్స్ గంజాయి ప్రత్యేక తనిఖీలు....



ఎల్లారెడ్డిపేట మే 26 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలాల్లోని కిరాణా పాన్ షాప్ బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు .మత్తు పదార్థాల విక్రయ రవాణాపై కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేటలోని గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట బస్టాండ్ ప్రాంతాలలో డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రోజు పోలీస్ అధికారులు నార్కోటిక్ సహాయంతో ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహించాయి . అనుమానస్పద వ్యక్తులను ,వస్తువులను బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కూడా లేదా..?

**ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి.**

**ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**




కరీంనగర్ టౌన్, మే 26 ( ప్రజాజ్యోతి ) ప్రజాస్వామ్యంలో ఒక ఉద్యోగి తన అభిప్రాయం చెప్పడం తప్పా..? రైతుల సమస్యల గురించి మాట్లాడటం నేరమా అని ఏ ఐ ఎఫ్ బి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ప్రశ్నించారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్ చేసిన వ్యాఖ్యలు, ఆ తరువాత వచ్చిన సస్పెన్షన్ నిర్ణయం ఇప్పుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో, మీడియాలో పెద్ద చర్చకు దారితీసిందని అన్నారు. తాను రాజకీయాల గురించి మాట్లాడలేదు అని చెప్తున్నా ప్రభుత్వం నియంత్రత్వంగా వ్యాహరించి ఉద్యోగం నుండి తొలగించదాం సిగ్గు చెటని విమర్శించారు. తక్షణమే ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 307,రూపాయలు చెల్లించాలి.**

**ఫోటో విధానం రద్దు చేయాలి**

**పాత విధానాన్ని కొనసాగించాలి**

**వి బి జి రామ్ జి పేరును తొలగించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పేరును కొనసాగించాలి..**



బోయినిపల్లి,మే 26 (ప్రజా జ్యోతి): బోయినిపల్లి మండలం రత్నం పేట గ్రామంలో సిపిఎం పార్టీ పక్షాన ఉపాధి హామీ కూలీలను సందర్శించి వారి సాధక బాధాకలు తెలుసుకోవడం జరిగింది. వారు చేసిన పనికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కూలీ ఏదైతే ఉందో 307, రూపాయలు బ్యాంకులో వారి ఖాతాలలో రావడంలేదని ఉపాధి హామీ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఫోటో నిబంధనలు ఏవైతే ఉన్నాయో ఎత్తివేయాలని సమయం వృధా అవుతుందని ఆరోపిస్తున్నారు. అలాగే ప్రతి 15 రోజులకు ఒకసారి, వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీల పక్షాన పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. మండల కేంద్రంలోని సత్యంగా సాధనం మందిరాన్ని సిరిసిల్ల ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు సందర్శించి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞాన్ని ప్రవచనాన్ని విని శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటబుల్ ట్రస్టులో ఈనెల 20 నుంచి 28 వరకు పురుషోత్తమ మాసం సందర్భంగా మహాభారతయజ్ఞ, కార్యక్రమాలను డాక్టర్ మహేశ్వర శర్మ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు .ఎస్ పి డి ఎస్ పి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని లో పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గుప్తా చాలువాతో ఘనంగా వెంకటేశ్వర్లను సన్మానించారు.

# సభ్యత్వ నమోదులో కరీంనగర్ ను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలి:

**– గంగుల, జీవన్ రెడ్డి**



కరీంనగర్ బ్యూరో,మే 26 (ప్రజాజ్యోతి ) బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలపాలని మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. గులాబీ బాస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు .కరీంనగర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసారి సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబాన్ని సభ్యత్వ నమోదులో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటి అమలులో విఫలమై ప్రజలను నిరాశపరుస్తోందని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండూరి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ కమిషనర్ సువార్తను సస్పెండ్ చేయాలి

**– సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

కరీంనగర్ టౌన్, మే 26( ప్రజాజ్యోతి ) నగరంలో పారిశుద్ధ్య కార్మికురాలిపై జరిగిన అన్యాయ ఘటనపై సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అకారణంగా పారిశుద్ధ్య కార్మికురాలిపై తప్పుడు కేసు నమోదు చేయించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపిస్తూ మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్తను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మునిసిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త తన ఇంటి పనుల కోసం పారిశుద్ధ్య కార్మికురాలిని పిలిపించి బట్టలు ఉతకమని చెప్పారని తెలిపారు. అయితే తాను శివభక్తురాలినని, ఆ రోజు ఆ పని చేయలేనని బాధితురాలు చెప్పడంతో కక్ష పెంచుకుని ఆమెపై బంగారం దొంగతనం ఆరోపణలు చేస్తూ తప్పుడు కేసు నమోదు చేయించారని ఆరోపించారు. అదే సమయంలో టూ టౌన్ పోలీసులు సరైన ప్రాథమిక విచారణ చేయకుండా బాధితురాలిపై విచక్షణారహితంగా వ్యవహరించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సభ్య సమాజాన్ని కలచివేసే చర్య అని అన్నారు. ఒక ఉన్నతాధికారి ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని విమర్శిం చారు. మున్సిపల్ కార్మికులను ఇంటి పనులకు వినియోగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ఆయన, కరీంనగర్ నగరంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వివరాలను మున్సిపల్ కమిషనర్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళకు ప్రభుత్వం పూర్తి రక్షణ, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై, థర్డ్ డిగ్రీకి పాల్పడిన పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు.



# ఘనంగా ఆత్మ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

బోయినిపల్లి మండలానికి చెందిన ఆరు గురికి ఆత్మ కమిటీలో చోటు

శుభాకాంక్షలు తెలిపిన కొమ్మనబోయిన సువీన్ యాదవ్

**బోయినిపల్లి,మే26 (ప్రజా జ్యోతి):** బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన ఆరుగురు నాయకులకు ప్రతిష్టాత్మకమైన ఆత్మ ఏటీఎం ఏ కమిటీలో స్థానం దక్కింది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించి న ఆత్మ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సువీన్ యాదవ్ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి , సర్పంచులు కనకయ్య,మోహన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయికులు రమణ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆశీస్సులతో, పార్టీ కోసం నిరంతరం శ్రమించే నిబద్ధత గల కార్యకర్తలకు ఆత్మ కమిటీలో పదవులు దక్కడం హర్షణీయమన్నారు. నూతన సభ్యులు రైతులకు, ప్రభుత్వానికి నడు మ వారధిలా ఉంటూ వ్యవసాయ రంగ ప్రగతికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు పొందిన వారు మండ ల ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమ లో మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

వేములవాడ,మే.26:ప్రజాజ్యోతి. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ఏర్పాటు చేసిన మెప్మా క్యాంటీన్ & క్యాటరింగ్ కేంద్రాన్ని రాజరాజేశ్వరి దేవి మహిళా స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి క్యాంటీన్ల ఏర్పాటుకు పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. క్యాంటీన్ ప్రారంభోత్సవం అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్యాంటిన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్‌లో స్వయంగా భోజనాన్ని స్వీకరించి, రుచిని మరియు నాణ్యతను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడ ప్రభుత్వాసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే పేద రోగులతో పాటు, వారి సహాయకులకు, అలాగే దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఈ క్యాంటీన్ ద్వారా ఎంతో మేలు



జరుగుతుందని కొనియాడారు. చాలా తక్కువ ఖర్చుతోనే అందరికి నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం ఇక్కడ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. దీనివల్ల ఒకవైపు ప్రజలకు తక్కువ ధరకే భోజన వసతి దొరకడమే కాకుండా, మరోవైపు స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చక్కటి ఉపాధి లభించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ క్యాంటీన్‌ను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తుందని చైర్మన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు స్థానిక వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా స్థాయిలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

### ...ఎస్సార్ఎంఓ, కేఎస్ఓ

### ఒలంపియాడ్‌లలో 2వ, 3వ ర్యాంకులు సాధన



పెద్దపల్లి ప్రతినిధి, మే 26 ప్రజా జ్యోతి: పెద్దపల్లి అమర్‌నగర్‌లోని గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఎడుహంట్ ఒలంపియాడ్స్, విశాఖపట్నం ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా శ్రీనివాస రామానుజం మ్యాథ్స్ ఒలంపియాడ్, కలాం సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ పరీక్షలకు అర్హత సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. ఇటీవల ప్రకటించిన సెకండ్ లెవెల్ ఫలితాల్లో 300కు పైగా పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతూ గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. 4వ తరగతి విద్యార్థిని యు. అమూల్య యోగా, 7వ తరగతి విద్యార్థిని బి. నిశ్చిత సౌత్ ఇండియా స్థాయిలో ద్వితీయ ర్యాంకులు సాధించి సిల్వర్ మెడల్స్ అందుకున్నారు. అలాగే 3వ తరగతి విద్యార్థి పి. అశ్వంత్, 4వ తరగతి విద్యార్థిని హను శ్రీ సౌత్ ఇండియా స్థాయిలో తృతీయ ర్యాంకులు సాధించి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా 6వ తరగతి విద్యార్థిని ఏ. ఆధ్యా మాట్లాడుతూ పోటీ పరీక్షలు తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని, భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజని దేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# దుబాయ్‌లో ఉద్యోగ అవకాశాలు

### ....జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి, ప్రతినిధి మే – 26 ప్రజా జ్యోతి: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ) ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (దుబాయ్) లో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నట్లు పెద్దపల్లి జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్‌ను తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు. యు.ఏ.ఇ లో టైల్ మేసన్స్, షట్టరింగ్ కార్పెంటర్, ఆర్‌సిసి వర్కర్, స్టీల్ ఫిక్సర్, స్కాఫోల్డర్, జనరల్ హెల్పర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు అవసరమని పేర్కొన్నారు. టెక్నికల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకూజూణ 1453 (సుమారు 37,800/–) జీతం, ఫుడ్ అలవెన్స్, అటెండెన్స్ బోనస్ కల్పించబడుతుందని, జనరల్ హెల్పర్ పోస్టులకూజూణ 1200 (సుమారు × = 31,200/–) జీతం అందించబడుతుందని, అభ్యర్థులకు కనీసం 1 సంవత్సరం అనుభవం ఉండాలి (ఫ్రెషర్స్ కూడా జనరల్ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు



చేసుకోవాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, కంపెనీ వారే వసతి, రవాణా సదుపాయాలను కల్పిస్తారని, ప్రారంభ ఒప్పంద కాలం (కాంట్రాక్ట్) 2 సంవత్సరాలు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ నవీకరించిన రెజ్యూమేను tomcom.resume@gmail కు పంపాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in ని సందర్శించవచ్చని, 8328602231, 9440050951 , 9440051452 ఫోన్ నంబర్ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విఓఎల నిరసన దీక్షకు సిఐటియు మద్దతు..



కొనరావుపేట, మే 26(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన నిరసన దీక్షకు సిఐటియు నాయకులు ఎల్లారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని వివోఏలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం ఐదువేల వేతనంతో వివోఏ లతో వెట్టి చాకిరీ చేయించడం అన్యాయమని మండిపడ్డారు. వివో ఏ లకు 20వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎల్లారెడ్డిపేట సత్యంగా సదనం సందర్శించిన డి.ఎస్.పి....



ఎల్లారెడ్డిపేట మే 26 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సత్యంగా సాధనం మందిరాన్ని సిరిసిల్ల ఎస్పి డీఎస్పీ వెంకటేశ్వర్లు సందర్శించి ఆలయంలో జరుగుతున్న మహాభారత యజ్ఞాన్ని ప్రవచనాన్ని విని శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటబుల్ ట్రస్ట్‌లో ఈనెల 20 నుంచి 28 వరకు పురుషోత్తమ మాసం సందర్భంగా మహాభారతయజ్ఞ, కార్యక్రమాలను డాక్టర్ మహేశ్వర శర్మ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు . ఎస్ పి డి ఎస్ పి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని లో పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గుప్తా చాలువాతో ఘనంగా వెంకటేశ్వర్లను సన్మానించారు.

## ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తాం.



గంభిరావుపేట మే 26 ( ప్రజా జ్యోతి); గంభిరావుపేట మండల కేంద్రంలో ఐకెపి మరియు వివోఏలు మంగళవారం రోజున మండల పరిషత్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివో ఏ లకు కనీస వేతనం ప్రతి నెల 20 వేలు ఇవ్వాలని, మరియు సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలి, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, మరియు 20 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని, ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలి వాటితోపాటు 58 జీవోను సవరించాలని కోరారు తమ డిమాండ్లను నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి, వివో ఏలు పాల్గొన్నారు.

## నూతన ఆత్మ కమిటీప్రమాణ స్వీకారమహోత్సవంకుహాజరైన ప్రభుత్వ విప్.





వేములవాడ,మే.26,ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోనిరాజశ్రీ గార్డెన్స్ లో ఆత్మ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం రోజున జరిగింది వేములవాడ సిరిసిల్ల డివిజన్ ఆత్మ కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు ప్రభుత్వవిప్ మాట్లాడుచు రైతుల అభివృద్ధికి ఆత్మ కమిటీ కీలక పాత్ర పోషించాలన్నారు ఆధునిక వ్యవసాయ పద్ధతులు సాంకేతిక సలహాలు రై తులకు అందించవలసిన అవస రము ఉందని తెలిపారు వ్యవసాయ అధికారులతో సమ న్వయం చేసుకుంటూ దిగుబడి ఎక్కువ వచ్చే విధంగా రైతులకు మేలు జరుగుటకుఎల్లవేళలా అం దుబాటులో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ఆ త్మకమిటీ సభ్యులు ప్రమాణ స్వీ కారం చేశారు. ఈకార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కౌన్సిలర్ లు తుమ్ మధు తోట రాజు కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు అర్బన్ కాం గ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు రూరల్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## సీనియర్ వైద్యుడి మృతి




కోనరావుపేట, మే.26(ప్రజా జ్యోతి) కొనరావు పేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సీనియర్ ఆర్ఎంపి వైద్యుడు యెల్లె ముత్యం,(80) మృతి చెందాడు. మండలంలోని కనగర్తి నాగారం పల్లిమక్త గ్రామాల్లో చాలా సంవత్సరాలు వైద్య సేవలు అందించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముత్యం, మృతి చెందడంతో విషాదం నెలకొంది. మృతునికి భార్య కళావతి, కుమారులు శ్రీనివాస్, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని కోనరావుపేట మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ కుమార్, భాస్కర్ రావు, తదితరులు పరామర్శించారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

..జిల్లా వ్యవసాయ శాఖ అధికారి. శ్రీనివాస్

..పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి

..నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



పెద్దపల్లి ప్రతినిధి, మే- 26 ప్రజా జ్యోతి: పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. పెద్దపల్లి జిల్లాలో వరి పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతు న్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉంద న్నా రు. అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బ నం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని , దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని సూచించారు. జిల్లాలో పంట అవశేషాల దహనాన్ని నిరోధించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి స్పష్టం చేశారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, శాశ్వత వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

-కార్పొరేటర్ మాసం గణేష్....



కరీంనగర్ కార్పొరేషన్, మే 26 ప్రజాజ్యోతి :- బాల్య వివాహాలను అరికట్టాలని , బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు తీవ్ర నష్టం జరుగుతుందని 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంగళవారం రోజున బాల్య వివాహరహిత తెలంగాణ ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే ఆడపిల్లలకు కలిగే ఇబ్బందులు నష్టాలను వివరించారు. సినిమాల ప్రభావాల వల్ల కొంతమంది చిన్న వయసులోనే పెడదారి పడుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పచుకొని వాటి సాధన కోసం ముందు కొనసాగాలన్నారు. . 1098 చైల్డ్ హెల్ప్ లైన్ మెంబెర్ సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ను కంప్లైంట్స్ కోసం వినియోగించుకోవాలని, నేరుగా చిన్నారుల సమస్యలను తెలియజేయవచ్చని చెప్పారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ద చూపాలని , మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందని , తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుంద న్నారు. పి హెచ్ సి ల లో మహిళలు క్రమంగా హెల్త్ చెకప్ లు చేయించుకోవాలని సూచించారు. . ఈ కార్యక్రమం లో . వార్డ్ ఆఫీసర్ చంద్ర హాస్, బి సి సతీష్, 1098 మెంబెర్ సాయి, స్వప్న, అంగన్వాడీ టీచర్స్, ఆర్ పి ఎస్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా గ్రూపు సభ్యులకు చీరలు పంపిణీ చేసిన మాసం గణేష్.

39వ డివిజన్ పరిధిలోని భారతరత్న, శ్రీనిధి, మహాత్మ మహిళా సమాఖ్య సభ్యులకు మంగళవారం రోజున ఇందిరమ్మ చీరలను కార్పొరేటర్ మాసం గణేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివో సునీత, ఆర్.పి మానుకోట సునీత, రమ, రాధా , లక్ష్మీ శారద లతో పాటు ఆయా మహిళ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## 22 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



వేములవాడ,మే,26,ప్రజాజ్యోతి. శాత్రాజుపల్లి ఉన్నత పాఠశాల లో 2003-2004 సంవత్సరం లో 10 వ, తరగతి చదివిన విద్యార్థులు నేడు ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వాహిశారు. ఈ సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను నేమరువే సుకుంటూ , ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకొని , గతంలో గడిపిన ఆనందకరమైన మధుర క్షణాలను గుర్తుచేసు కున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి ఆటలు, పాటలు ,నృత్యా లతో ఆరోజంతా ఉల్లాసంగా గడిపారు. ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినపుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,దయానంద్, వెంకటగిరి,రేగుల శ్రీనివాస్ మరియు విద్యార్థులు కమలాకర్, చందనం శ్రీనివాస్,శ్రావన్, కార్తీక్,నజీమా, లావణ్య,స్వప్న, నాగజ్యోతి పాల్గొన్నారు.

## బాల్యవివాహం బ్రతుకు ఆగం బాల్యవివాహాలు లేని తెలంగాణ కోసం కృషిచేద్దాం



**గంభీరావుపేట మే 26 (ప్రజాజ్యోతి)** గంభీరావు పేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను వివరించడం జరిగింది. బాలలకు చిన్న వయసులో పెళ్లి చేయడం ద్వారా శారీరక సమస్యలు వస్తాయని మళ్లీ వారు గర్భం ధరించడం వలన వారికి శక్తిహీనతతో కూడిన రక్తహీనతతో కూడిన పోషకాహార లోపంతో కూడినటువంటి పిల్లలు జన్మించే అవకాశం ఉంటుంది వారు భవిష్యత్తులో అనేక రకాలైనటువంటి వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉంటుంది. ఇలా శారీరకపరంగా చూసినప్పుడు బాల్యవివాహాలను నివారించాలని సూచించారు. అలాగే సామాజిక ఆర్థిక మానసిక అంశాలలో కూడా బాల్యవివాహాలు అనేక రకాలైన ఇబ్బందులు కలిగిస్తాయని వివరించడం జరిగింది. సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి మాట్లాడుతూ బాల్య వివాహం చెడ్డరీత్యా నేరమని అమ్మాయిలకు 18 సంవత్సరాల వయసు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకముందు పెళ్లి చేస్తే వారికి జైలు శిక్ష రెండు సంవత్సరాలు లక్ష రూపాయల జరిమానా కు గురి అవుతారని హెచ్చరించడం జరిగింది. పాఠశాల నుంచి ఆర్డీవో బర్త్ సర్టిఫికెట్స్ మాత్రమే పరిగణలోకి తీసుకుంటారని తెలియజేయడం జరిగింది.

అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీ లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ పిల్లలు కెరీర్ మీద దృష్టి పెట్టాలని సూచించారు. స్నేహ క్లబ్బులు పిల్లల యొక్క ఎదుగుదలకు తోడ్పడతాయనివివరించారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు 18 సంవత్సరాలు నిండిన వారికే వర్తిస్తాయని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181,100 24 గంటలు 360 రోజులు 65 రోజులు పని చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఏ రకమైన ఇబ్బందులు తలెత్తిన వెంటనే కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్,స్థానిక సర్పంచ్ పద్మ సిడిపిఓ ఉమారాణి, సూపర్వైజర్ రేనుక, టిహబ్ – రోజా, డి సి పి ఓ కవిత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది వీరబోయిన సాయిరాం , అన్ని గ్రామాల సర్పంచులు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



**మంథని, మే 26 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో మంగళవారం బాల్య వివాహాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో యువకులకు 21 సంవత్సరాలు యువతులకు 18 సంవత్సరాలు రానిదే వివాహాలు చేయవద్దని అలా చేసినచో పెళ్లి పెద్దలు, తల్లిదండ్రులు చట్టప్రకారం శిక్షించబడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి, రజిత, గ్రామ నాయకులు సంజీవరెడ్డి, కావటి సందీప్, ఆయా సునీత, పేరెంట్స్ పాల్గొన్నారు

## బుధవారంపేటలో బీభత్సం సృష్టించిన అకాల వర్షం

### – ఇళ్లపై ఎగిరిపడ్డ ఇనుప రేకులు





**రామగిరి, మే 26 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని బుధవారంపేటలో గ్రామపంచాయతీ పరిధిలోని తెనుగుపల్లి సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం తీవ్ర బీభత్సాన్ని సృష్టించింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కారణంగా గ్రామానికి చెందిన పెయ్యాలా కనుకయ్య గారి ఇంటి ముందు ఏర్పాటు చేసిన ఇనుప రేకులు, ఇనుప పైపులు ఒక్కసారిగా గాలికి లేచి ఎగిరిపోయి సమీపంలోని ఇళ్లపై పడటంతో తీవ్ర నష్టం జరిగింది. గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్, వేల్పుల సంతోష్, వేల్పుల మల్లికార్జున్‌ల ఇళ్లపై భారీ ఇనుప రేకులు, పైపులు పడటంతో ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇళ్ల పైకప్పులు పగిలిపోవడంతో పాటు గోడలు దెబ్బతిన్నాయి. ఇంట్లో ఉన్న ఫర్నిచర్, గృహోపకరణాలు, విద్యుత్ సామగ్రి కూడా నాశనమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు ఇళ్లలోనే ఉన్నప్పటికీ అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. భారీ శబ్దంతో ఇనుప రేకులు ఇళ్లపై పడటంతో స్థానికులు పరుగులు తీస్తూ బయటకు వచ్చారు. గ్రామస్తులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలను బయటకు తీసుకువచ్చారు. రాత్రి సమయంలో కురిసిన వర్షం కారణంగా బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఈ ఘటనలో లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షాలు, ఈదురుగాలులతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చొప్పదండిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**చొప్పదండి మే 26 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీని ఇంకా ఉన్నత స్థానంలో ఉంచుతానని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి అన్నారు. రెండవసారి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను పార్టీ కార్యకర్తలు ,నాయకులు ఘనంగా సన్మానించారు. చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండవసారి నియమితులైన నిజానపురం చందును కూడా కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల కోరిక మేరకు పార్టీ అధినాయకత్వం విధేయతకు పట్టం కట్టిందని అన్నారు. ఇరువురు నాయకులు కార్యకర్తల పట్ల అభిమానం, పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. కార్యకర్తల మనోభావాలను గుర్తించి రెండవసారి పదవి బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని, ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకునే స్వభావం వీరిదని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్రెడ్డి ,పిట్టల వెంకటేష్, డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్ ,చిలుక సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్'ను ముస్లిం మైనారిటీ ప్రజలు శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలి

**కరీంనగర్ కార్పొరేషన్ 26 ప్రజా జ్యోతి :-** పవిత్ర పండుగైన 'బక్రీద్'ను ముస్లిం మైనారిటీ ప్రజలు శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. 28 వ తేదిన జరగబోయే బక్రిద్ పండగను పురస్కరించుకుని కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. సప్తగిరి కాలనీ, చింతకుంట, సాలెహేనగర్ ఈద్గాలను ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి... ఏర్పాట్లను పరిశీలించారు. బక్రిద్ పండగకు చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేస్తు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరంలోని ఈద్గాల ప్రాంగణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పారిశుధ్య పనులను చేపట్టాలని అన్నారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి వసతి, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈద్గాల వద్ద పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలని ఆదేశించారు. ?"నగరంలో పండుగను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ముస్లిం మైనారిటీ సోదరులకు బక్రిద్ శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ కార్యక్రమం లో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ వెంకటేశ్వర్లు, సీఐ కోటేశ్వర్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు గోస బిజెపి భరోసా బస్సు యాత్రను జయప్రదం చేయండి.

**బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిరువేరి సంపత్ కుమార్.**



**కాల్వ శ్రీరాంపూర్ మే 26 (ప్రజా జ్యోతి)** రైతు గోస బీజేపీ భరోసా బస్సుయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 27 బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు తో పాటు 8 మంది ఎంపీలు 7 ఎమ్మెల్యేలు 3 ఎమ్మెల్సీలతో మార్కెట్ యార్డ్ ను సందర్శించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు. కార్యకర్తలు. అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## గాలివాన బీభత్సం.





కాల్వ శ్రీరాంపూర్ మే 25 (ప్రజా జ్యోతి)

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పొద్దంతా భానుడి ప్రతాపం తో భగభగ ఎండలకు మనుషులు అతులంతులం కాగా. వడదెబ్బకు పిట్టల రాలిపోతున్నారు. సాయంత్రం వేళ తీవ్రగాలి వాన మంగళవారం రోజున తీవ్ర బీభత్సం సృష్టించింది. కిష్టంపేట్. మోట్లపల్లి. మీర్జంపేట్. తారుపల్లి. చిన్నరా తుపల్లి. తదితరగ్రామాల్లో రేకుల ఇండ్లు పైకప్పులు లేచిపోయాయి. దినితో తీవ్ర నష్టం వాటిల్లగా. రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడడంతో. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని. కూలిపోయిన రేకుల షెడ్ల బాధితులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని . బాధితులు కోరుతున్నారు

## బిజిగీర్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు కట్టుదిట్టమైన బందోబస్తు: సీపీ గౌసే ఆలం



**జమ్మికుంట, మే 26 (ప్రజాజ్యోతి):** ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బిజిగీర్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా చేపట్టనున్న బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌసే ఆలం పరిశీలించారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్‌తో కలిసి దర్గాను సందర్శిం చారు. ఈ సందర్భంగా దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లా అలై సమాధులను దర్శించుకుని చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హస్మి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ గౌసే ఆలం మాటాడుతూ.. మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు వేలాదిమంది భక్తు లు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. స్పెషల్ టీం పోలీసులతో పాటు నిరంతర నిఘా కొనసాగిస్తామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజిగీర్ షరీఫ్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాచపల్లి వనజ–రాజయ్య, కార్యదర్శి ఇంగ్లే రాజు, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వాహక అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, అలీ షరీఫ్, అజ్మత్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# బేకరీల నిర్వాకం – ప్రజల ప్రాణాలతో చెలగాటం

### – పాడైపోయిన తినుబండారల విక్రయం
### – ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ఏర్పడుతున్న ముప్పు



**రామగిరి, మే 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని సెంటినరీ కాలనీలో బేకరీల నిర్వాకం రోజురోజుకూ పెరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికొదిలేసిన పరిస్థితి కనిపిస్తోంది. ఎక్స్‌పైర్ అయిన కేకులు, కరాబైన తీపి పదార్థాలు, రోజుల తరబడి ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన ఆహారాలను యథేచ్ఛగా విక్రయిస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం సెంటినరీ కాలనీలోని ఓ ప్రధాన వీధిలో గల బేకరీలో కరాబైన "కూల్ కేక్" విక్రయించిన ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఓ వినియోగదారుడు కేక్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లగా, తినగానే అది పూర్తిగా పాడైందని గుర్తించి వెంటనే బేకరీ యజమానిని ప్రశ్నించాడు. అయితే మొదట బుకాయించిన యజమాని, తర్వాత "మిస్టేక్ జరిగింది" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి చేతులు దులుపుకోవడం మరింత వివాదాస్పదమైంది. అయితే అసలు ప్రశ్న బేకరీ యజమానులకే కాదు... ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపైనే ఉత్పన్నమవుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకుండా కార్యాలయాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో, కాలనీల్లో డజన్ల కొద్దీ బేకరీలు నడుస్తున్నా వాటిలో ఎంతమందికి సరైన లైసెన్సులు ఉన్నాయి? ఎక్కడ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారు? ఎక్కడ ఎక్స్‌పైర్ పదార్థాలు విక్రయిస్తున్నారు? అనే అంశాలపై అధికారుల వద్ద సరైన పర్యవేక్షణ లేదని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు ఫిర్యాదులు చేసినా "చూస్తాం", "తనిఖీ చేస్తాం" అనే మాటలకే పరిమితమవుతున్నారని, కాని క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు బేకరీ యజమానులతో అధికారుల కుమ్మక్కు కారణంగానే ఇలాంటి అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫుడ్ సేఫ్టీ విభాగం పేరు మాత్రమే ఉన్నా, ప్రజల ఆరోగ్య రక్షణలో మాత్రం పూర్తిగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిల్లలు, యువత ఎక్కువగా వినియోగించే కేకులు, పఫ్‌లు, బర్గర్లు, స్వీట్లు వంటి పదార్థాల్లో నాసిరకం పదార్థాలు, పాడైన క్రీమ్‌లు ఉపయోగిస్తున్నా అధికారుల తనిఖీలు కనిపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగి ప్రాణనష్టం జరిగిన తర్వాతే అధికారులు మేల్కొంటారా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిద్రమత్తు వీడి సెంటినరీ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లోని బేకరీలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎక్స్‌పైర్ అయిన తినుబండారాలను విక్రయిస్తున్న షాపులను సీజ్ చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాల కంటే లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# జన గణన ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

### – కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ కార్పొరేషన్, మే 26 ప్రజాజ్యోతి :-** భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనాభా గణన ఎంతో కీలకమైందని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. నగరంలో కొనసాగుతున్న తొలి దశ జనాభా గణన (సెన్సెస్) ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పలు డివిజన్లలో పర్యటించారు. నగరంలోని రాంనగర్, మంకమ్మతోట తదితర ప్రాంతాల్లో పలు హౌజ్ లిస్ట్ బ్లాక్ లను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. గణనలో చేపడుతున్న విధానం, నెంబరింగ్, వివరాల సేకరణ, నమోదు తదితర విషయాల పై ఎన్యూమరేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జన గణన ప్రక్రియ వేగవంతం పై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... జన గణన లో ప్రతి ఇంటినీ సర్వే చేయాలన్నారు. హౌజ్ నంబరింగ్, నివాస గృహాల వివరాల సేకరణ అత్యంత కీలకమని తెలిపారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌ల పరిధిలో ప్రతి ఇంటినీ సందర్శించి, ఖచ్చితమైన వివరాలను సేకరించాలన్నారు. సర్వేను సూపర్ వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. నగర వ్యాప్తంగా దాదాపు 166231 నివాస గృహాలు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు దాదాపు హౌజ్ లిస్ట్ బ్లాక్ వారిగా మొత్తం 98064 నివాస గృహాలు పూర్తైనట్లు తెలిపారు. జన గణన ప్రక్రియను మరింత వేగవంతం చేశామని ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం ప్రజల జీవన స్థితిగతులు, గృహ వసతుల సమాచారం తదితర ఖచ్చితమైన వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే స్వీయ గణన చేసుకున్న వారు యూనికోడ్ ఐడీ నెంబర్ వివరాలను మీ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు అందించాలని పిలుపు నిచ్చారు. నగర ప్రజలు జన గణన ప్రక్రియకు పూర్తి స్థాయిలో సహకరించి... ఖచ్చితమైన వివరాలను అందిస్తే... ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని దీనికి నగర ప్రజలు సహకరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు గణాంకాలే ప్రాతిపదిక అని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇంచార్జ్ అధికారులు సమన్వయంతో పని చేసి జన గణన ను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైన సమస్యలు వస్తే సూపర్ వైజర్లు పరిశీలించి తక్షణమే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జన గణన ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టి... పారదర్శకంగా పకడ్బందీగా జన గణన ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంచార్జ్ అధికారి వేణు, ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం




**జమ్మికుంట, మే 26 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, పెండింగ్ కేసుల వివరాలను సీపీ పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగిస్తున్న ఆధునిక సాంకేతికతలైన జబుచీ-2.0, యా-జ్యూా, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ టూల్స్, బాడీ వార్న్ కెమెరాలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాటిని రోజువారీ విధుల్లో సమర్థవంతంగా ఉపయోగించాలని ఆదేశించారు. జమ్మికుంట పరిధిలోని గ్రామాలను సెక్టార్లు, సబ్‌సెక్టార్లుగా విభజించి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సీపీ స్పష్టం చేశారు. అలాగే రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రూరల్ ఇన్స్పెక్టర్ వెంకట్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం.

## – ప్రామిసరీ నోట్లు స్వాధీనం.

**కొనరావుపేట, మే.26 ప్రజా జ్యోతి)** అధిక వడ్డీల పేరుతో వసూలు చేస్తూ ప్రజలను చిత్రహింసలకు గురి చేస్తున్న వడ్డీ వ్యాపారులపై కోనరావుపేట పోలీసులు దాడులు నిర్వహించారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన కస్తూరి కిషన్, దొంతుల శ్రీరాములు, బీమనపెల్లి ప్రభాకర్, ఇళ్లలో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారి ఇళ్లలో ప్రామిసరీ నోట్లు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజలను వేధిస్తున్న వారిపై



చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అక్రమ వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# కార్పొరేటర్లూ... అవినీతికి పాల్పడొద్దు

పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నా

అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవ చేయండి

అవినీతికి పాల్పడే అధికారులపైనా చర్యలకు వెనుకాడబోం

బీజేపీకి మంచి పేరు తెచ్చేలా పనులు చేయండి

బీజేపీ కార్పొరేటర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హితవు



**కరీంనగర్ కార్పొరేషన్, మే 26 ప్రజాజ్యోతి :-** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ కార్పొరేటర్లు అవినీతికి పాల్పడొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అవినీతికి తావులేకుండా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం... కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నామని, ఆయా నిధులు సక్రమంగా వినియోగిస్తూ కరీంనగర్ ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అనంతరం కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు బీజేపీ కార్పొరేటర్లతో అరగంటపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "కరీంనగర్ ప్రజలు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత పాలనకు భిన్నంగా అవినీతికి తావులేకుండా పనులు చేయాల్సిన అవసరం ఉంది. అవినీతికి పాల్పడితే మాత్రం సహించే ప్రసక్తేలేదు. మీ పనితీరుతో బీజేపీకి మంచి పేరు తీసుకురావాలి."అని కోరారు. యూసీఎఫ్ స్కీం పేరిట కరీంనగర్ కు రూ. 840 కోట్లు మంజూరయ్యాయని, నయాపైసా అవినీతి లేకుండా అభివృద్ధి పనులు చేపట్టి పార్టీకి, నాకు మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత మీపైనే ఉందని కార్పొరేటర్లకు సూచించారు. కార్పొరేషన్ లో కొందరు అధికారులు మాట వినడం లేదని, అవినీతికి పాల్పడుతున్నారంటూ కొందరు కార్పొరేటర్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. "అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోం. ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులను కూడా ఉపేక్షించేది లేదు"అని స్పష్టం చేశారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పని చేస్తే మరో 10 ఏళ్ల పాటు కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ అధికారంలో ఉంటుందని చెప్పారు.



# ఎల్లమ్మ సిద్దోగంలో పాల్గొన్న ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.




**కొనరావుపేట, మే .26(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ సిద్దోగంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మక్కలు కొనుగోలు చేపట్టాలని రైతుల ధర్నా



**కాల్వశ్రీరాంపూర్ మే 26 (ప్రజా జ్యోతి)** మక్కలు కొనుగోలు చేయాలని రైతులు మండల కేంద్రంలో మక్కల బస్తాలతో మంగళవారం రోజున నిరసన తెలుపుతూ రోడ్డుపై ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. దీనితో వాహనాల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. సంఘటన. తెలుసుకున్న పోలీసులు హుటాహుటి నా చేరుకొని శాంతింపజేశారు. దీనితో రైతులు ధర్నా విరమించుకున్నా రూ. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రాజన్నపేటలో తాటివనం దగ్ధం – గీత కార్మికుల ఉపాధికి ముప్పు



**బోయినిపల్లి,మే26 ( ప్రజాజ్యోతి):** బోయినిపల్లి మండలం, రాజన్నపేట గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో వందకు పైగా తాటి చెట్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో గీత కార్మికులుగా జీవనం సాగిస్తున్న గౌడ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నాగుల ఆగయ్య మాట్లాడుతూ.. తాటి చెట్లపైనే కుటుంబాల ఉపాధి ఆధారపడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారు లు విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పిట్టలవాడలో తాగునీటి సమస్య పరిష్కారం

**జమ్మికుంట, మే 26 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పిట్టలవాడలో తలెత్తిన తాగునీటి సమస్యను 24 గంటల్లోనే పరిష్కరించి నట్లు 5వ వార్డు కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం హై వోల్టేజ్ విద్యుత్ కారణంగా బావి మోటార్, స్టాటర్ కాలిపోవడంతో వార్డులో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన వెంటనే కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ స్పందించి మున్సిపల్ కమిషనర్ గట్టుల మల్లికార్జున స్వామి, ఏఈ వికాస్‌తో మాట్లాడి వాటర్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. దెబ్బతిన్న మోటార్‌ను వెంటనే రిపేర్‌కు పంపించడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు ఈ సందర్భంగా సహకరించిన మున్సిపల్ కమిషనర్ గట్టుల మల్లికార్జున స్వామి, ఏఈ వికాస్, పిట్టర్ స్వామి, వాటర్ బాయ్ పురుషోత్తం, వాటర్ సిబ్బందికి కౌన్సిలర్ యాట్ల సునీత – అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బోర్లకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి



**ఎండపల్లి, మే 26, ప్రజా జ్యోతి** , జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కా రానికి గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి,ప్రత్యేకంగా పట్టు బిగించారు. గ్రామంలోని పలు కాలనీల్లో వేసవి కాలంలో ప్రజలకు నీటి కొరత లేకుండా ముందస్తుగా గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా బోరు కు మరమ్మతులు చేయిస్తున్నారు,నీటి ఎద్దడి రాకుండా సర్పంచ్ తీసుకున్న చర్య పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు,

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**కథలాపూర్, మే 26 (ప్రజా జ్యోతి):** తాండ్రియాల గ్రామానికి చెందిన దేశవేని రాము గత సంవత్సరం తన సెల్ ఫోన్ పోగొట్టుకో వడంతో కథలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి దానిని దొరకబట్టారు. కాగా బాధితుడికి ఆ ఫోన్‌ని పోలీసులు మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికిరణ్ మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా.. దొంగత నానికి గురైనా ఆ ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అను నానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలని కోరారు.

## ఎల్లమ్మ తల్లి సిద్దోగంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**భీమారం మే 26 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా భీమారం మండలం గోవిందారం గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి సిద్దోగ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలక వర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు,

# బాల్య వివాహం బతుకు ఆగం

**( ప్రజా జ్యోతి కోరుట్ల రూరల్ మే 26:)**
**కోరుట్ల మండలంలోని గు మ్మాపూర్ గ్రామంలో**
99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 26 న నిర్వహించిన మహిళా వారోత్సవాలలో రెండో రోజు "బాల్య వివాహం -- బతుకు ఆగం" అనే నినాదంతో గొమ్ములాపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రౌట్ల స్రవంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పాల్గొన్నారు. 11 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లా ఐసీపీఎస్ ప్రతినిధి జాన్సన్ అవగాహన కల్పించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిహెచ్



రాధిక, పి అలేఖ్యలు పిల్లలకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" పై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, కిశోర బాలికలు పాల్గొని గ్రామపంచాయతీ పరిధిలో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి




**మేడిపల్లి, మే 26 ప్రజాజ్యోతి** బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి సూచించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో మేడిపల్లి, భీమారం మండలాల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పోలీసులు, పండుగ సందర్భంగా శాంతిభద్రతలు పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఆవుల అక్రమ రవాణా, గోవధ నిషేధంపై అవగాహన కల్పిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన ఎంటనే డయల్-100కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## బాల్య వివాహం బ్రతుకు ఆగం

### 99 రోజుల ప్రాణాలిక:

**(ప్రజా జ్యోతి ,కోరుట్ల రూరల్, మే 26)** కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాల్య వివాహం బతుకుదాం అనే శీర్షికన ఐలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా బాల్య వివాహాల వల్ల పసిపిల్లల భవిష్యత్తు ఆగం కాకుండా కాపాడటమే ఈ చట్టం ప్రాథమిక లక్ష్యం ఈ చట్టం ప్రకారం వివాహ సమయానికి అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరం నిండి ఉండాలి అంతకంటే తక్కువ వయస్సులో చేసే పెళ్లిళ్లు బాల్యవివాహాలుగా పరిగణించబడతాయి ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్టు అనుమానం వస్తే



వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా 181 హెల్ప్ లైన్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవనపల్లి రామకృష్ణ ఉప సర్పంచ్ సౌమ్య కార్యదర్శి నవీన్ అంగన్వాడీ టీచర్లు కాలేశ్వరి మంజుల విమల శైలజ నగూరి భాగ్యలక్ష్మి, సుజాత సుమతి రామ మహిళలు పాల్గొన్నారు.

## తాళ్ల ధర్మారంలో పిడుగుపాటు: తాటి చెట్టుపై పడి చెలరేగిన మంటలు, భయాందోళనలో గ్రామస్థులు

**1బీర్‌పూర్, మే 26 (ప్రజా జ్యోతి):** బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో మంగళవారం సాయంత్రం పిడుగుపాటు కలకలం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయి మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలోనే గ్రామంలోని నివాస గృహాల మధ్యలో ఉన్న ఒక తాటి చెట్టుపై భారీ మెరుపుతో కూడిన పిడుగు పడింది. పిడుగు పడిన వెంటనే తాటి చెట్టుకు పెద్ద ఎత్తున మంటలు అంటుకున్నాయి. ఇండ్ల సమూహం మధ్యలోనే ఈ ప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల నివసించే



ప్రజలు ప్రాణభయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు వ్యాపిస్తాయేమోనని గ్రామస్థులు తీవ్ర ఆందోళన చెందారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం గానీ, ఆస్తి నష్టం గానీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వర్షం పడుతున్న సమయంలో ప్రజలెవరూ బయట లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# పంచాయతీ కార్మికుల సంక్షేమానికి సర్పంచ్ నాగమణి ముందడుగు

**రాయికల్, మే 26 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి తలారి నాగమణి పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపించారు. సొంత ఖర్చులతో గ్రామంలోని 8 మంది పంచాయతీ కార్మికులకు తలా రూ.5 లక్షల ప్రమాద భీమా పాలసీలు చేయించి, వాటి బాండ్లను సోమవారం రాయికల్ ఎంపీడీఓ చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు సబ్బులు, సర్ఫ్, కొబ్బరి నూనె వంటి నిత్యావసర వస్తువులను కూడా పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల భద్రత, సంక్షేమం దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్



నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, వార్డ్ సభ్యులు బొమ్మెన లక్ష్మి బాబు, బూస గంగమల్లయ్య, కొల్ల ప్రమీల నారాయణ, లింగంపల్లి లక్ష్మణ్, నేమిల్ల లత స్వామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో మహిళా శక్తికి ప్రాధాన్యం



**రాయికల్, మే 26 (ప్రజా జ్యోతి)** రామాజీపేట అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా మహిళా వారోత్సవాలు నిర్వహణప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో భాగం గా రామాజీపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు, యువతులు, అంగన్వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం, పోషకా హారం, ఆర్థిక స్వావలంబన, కుటుంబ సంక్షేమం, బాలల సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళ‌ల హక్కులు, విద్య ప్రాధాన్యత, పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానంపై అంగన్వాడీ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా మహిళలతో పాటలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. గర్భిణీలు మరియు బాలింతలకు పోషకాహారంపై ప్రత్యేక సూచనలు అందించారు. అలాగే చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి, ప్రతి మహిళ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి ఏఎన్ఎం జలజ అంగన్వాడీ టీచర్లు జుంబర్తి జమున నాగేల్లి రమాదేవి మండల నిషిత ఆశా కార్యకర్తలు నాగిరెడ్డి లత సూర మమత పడిగెల లావణ్య వివో లు కవిత రజియా గ్రామ మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**– జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**



**బీర్పూర్, మే 26 (ప్రజా జ్యోతి):** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె బీర్పూర్ మండల కేంద్రంతో పాటు తాళ్ల ధర్మారం, కొల్వాయి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలిచారు. కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. లారీల కొరత లేకుండా చూస్తూ, తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీల వంటి డాక్యుమెంటేషన్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎక్కడా పెండింగ్ ఉంచకూడదని స్పష్టం చేశారు. కొనుగోలు సమయంలో తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని, పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతుల ప్రయోజనాలను కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఎండపల్లిలో మహిళా సంక్షేమ వారోత్సవాలు

**– మహిళా సాధికారత, సంఘాల బలోపేతమే లక్ష్యం,**



**ఎండపల్లి, మే , ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు మహిళా సంక్షేమ ,వారోత్సవాలలో బాగంగా, మంగళవారం రోజున జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మారం సునీత ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అండ్ ఆల్ చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్, గ్రామస్తులకు మహిళలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పిస్తూ అదేవిధంగా బాల్యవివాహాల వల్ల భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు వర్తించవని బాల్యవివాహాల చట్టాల గురించి అలాగే బాలల సంరక్షణ కొరకు అత్యవసర సౌకర్యం గురించి , వివరిస్తూ సేవలనీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, బాల్యవివాహాలు లేని భారతదేశము కోసం ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం బాల్యవివాహాల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, వైద్యశాఖ సిహెచ్ఓ మౌనిక మాట్లాడుతూ పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం అలాగే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం సునీత ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు, అంగన్వాడీ టీచర్స్ భారతి,లక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కడారి శ్రావణ్ సూపర్వైజర్ మధుసూదన్ వైద్యశాఖ సిహెచ్ఓ మౌనిక ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్లు గ్రామ మహిళలు ,తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ సీనియర్ నాయకుని తండ్రి మృతి పట్ల సంతపం తెలిపిన : మంత్రి అడ్లూరి



**గొల్లపెల్లి మే 26 (ప్రజాజ్యోతి)** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు అడ్వకేట్ తాండ్ర సురేందర్ తండ్రి సత్యనారాయణ మంగళవారం ఉదయం మృతిచెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాలలోని అడ్వాకెట్ సురేందర్ నివాసానికి వెల్లి సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు